## మరణము గెలిచెను మన ప్రభువు

పల్లవి: మరణము గెలిచెను మన ప్రభువు -మనుజాళి రక్షణ కోసమూ (2X)

ఎంత ప్రేమ, ఎంత త్యాగం, జయించె సమాధినీ (2X)

మరణము గెలిచెను మన ప్రభువు -మనుజాళి రక్షణ కోసమూ

1. పాపపు ఆత్మల రక్షణకై -గొర్రె పిల్ల రుధిరం నిత్య జీవమై (2X)

నిన్ను నన్ను పిలిచే శ్రీయేసుడు (2X)

ఎంత జాలి, ఎంత కరుణ యికను మన పైన (2X)

మరణము గెలిచెను మన ప్రభువు -మనుజాళి రక్షణ కోసమూ (2X)

2. నేడే పునరుద్దాన దినం -సర్వ మానవాళికి పర్వ దినం (2X)

పాపపు చెర నుండి విడుదల (2X)

ఎంత ధన్యం, ఎంత భాగ్యం -నేడే రక్షణ దినం (2X)

మరణము గెలిచెను మన ప్రభువు -మనుజాళి రక్షణ కోసమూ (2X)

## రుచి చూచి ఎరిగితిని

పల్లవి: రుచి చూచి ఎరిగితిని యెహోవా ఉత్తముడనియు

రక్షకు నాశ్రయించి నే ధన్యుడనైతిని || రుచి చూచి||

1. గొప్ప దేవుడవు నీవే స్తుతులకు పాత్రుడ నీవే

తప్పక ఆరాధింతు దయాళుడవు నీవే || రుచి చూచి||

2. మహోన్నతుడవగు దేవా ప్రభావము గలవాడా

మనసారా పొగడదను నీ ఆశ్చర్యకార్యములన్ || రుచి చూచి||

3. మంచి తనము గల దేవా అతి శ్రేష్టుడవు అందరిలో

ముద మార పాడెద నిన్ను అతి సుందరడవనియు || రుచి చూచి||

4. ప్రార్దింతును ఎడతెగక ప్రభు సన్నిధిలో చేరి

సంపూర్ణముగా పొం దెదను అడుగువాటన్నిటికి || రుచి చూచి||

## కలువరి గిరి సిలువలో

పల్లవి: కలువరి గిరి సిలువలో -పలు శ్రమలు పొందిన దైవమా (2X)

విశ్వ మానవ శాంతి కోసం -ప్రాణ మిచ్చిన జీవమా (2X)

యేసు దేవ నీదు త్యాగం - వివరింప తరమా (2X)

కలువరి గిరి సిలువలో -పలు శ్రమలు పొందిన దైవమా

1. కరుణ లేని, కఠిన లోకం - కక్షతో సిలువేసిన (2X)

కరుణ చిందు మోము పైన - గేలితో ఉమ్మేసిన (2X)

ముల్లతోను, మకుటమల్లి -నీదు శిరమున నుంచిరా

నీదు శిరమున నుంచిరా

కలువరిగిరి సిలువలో -పలు శ్రమలు పొందిన దైవమా

2. జాలి లేని పాప లోకం -కలువ లేదు చేసిన (2X)

మరణ మందు సిలువలోన -రుదిరమేనిను ముంచిరా (2X)

కలుష రహిత వ్యధను చెప్పి - అలసి సొలసి పోతివా

అలసి సొలసి పోతివా

కలువరి గిరి సిలువలో -పలు శ్రమలు పొందిన దైవమా (2X)

విశ్వ మానవ శాంతి కోసం -ప్రాణ మిచ్చిన జీవమా (2X)

యేసు దేవ నీదు త్యాగం వివరింప తరమా (2X)

కలువరి గిరి సిలువలో -పలు శ్రమలు పొందిన దైవమా

## దేవా నీకు స్తోత్రము

దేవా నీకు స్తోత్రము - యిచ్చావు నాకొక దినము

దేవా నీకు స్తోత్రము - యిచ్చావు నాకొక దినము

దీవించుము - నను ఈ దినము

దీవించుము - నను ఈదినము

జీవింతు నే నీకోసము

జీవింతు నే నీకోసము

ఆ ..ఆమెన్! ఆ ..ఆమెన్! ఆ ..ఆమెన్!

## జయము క్రీస్తూ

పల్లవి: జయము క్రీస్తూ - జయ జయ లివిగో
భయము దీరె మరణముతో
జయము క్రీస్తూ - జయ జయ లివిగో
భయము దీరె మరణముతో
సిలువ జయము మాకోసంబే
తులువ బ్రోవ విజయమహో
సిలువ జయము మాకోసంబే
తులువ బ్రోవ విజయమహో
జయము క్రీస్తూ - జయ జయ లివిగో
భయము దీరె మరణముతో

1. దేవా నవ్య సృష్టి - నీవే యిలజేసి
దేవా నవ్య సృష్టి - నీవే యిలజేసి
సాతానుని జాడ - సిలువలోనే దునుమాడ
జయగీతం రహిబాడ || జయము ||

2. పాతాళము నొంచి - పరలోకము దెరచి
పాతాళము నొంచి - పరలోకము దెరచి
పాపాత్ముల కెంత - భాగ్యమెంచె క్షమియించె
పాడుదమా స్తుతియించి || జయము ||

## విజయ ఘోష వినిపించెను విశ్వమంత

పల్లవి: విజయ ఘోష వినిపించెను విశ్వమంత -గళము లెత్తి వినిపించర స్తోత్ర గీతముల్
విజయ ఘోష వినిపించెను విశ్వమంత -గళము లెత్తి వినిపించర స్తోత్ర గీతముల్
హల్లెలూయా హల్లెలూయా - హల్లెలూయా హల్లెలూయా
హోసన్న హోసన్న హోసన్న హోసన్న హల్లెలూయా (4X)
విజయ ఘోష వినిపించెను విశ్వమంత – గళము లెత్తి వినిపించర స్తోత్ర గీతముల్

1. అణువణువున విమోచన రాగ రవళులు - పొంగి పొరలి నరాళిలో యీనాడు
అణువణువున విమోచన రాగ రవళులు - పొంగి పొరలి నరాళిలో యీనాడు
మృతుంజయుడై యేసు లేచెను -మానవ కోటికి రక్షణ కలిగెను
మృతుంజయుడై యేసు లేచెను -మానవ కోటికి రక్షణ కలిగెను
హల్లెలూయా హల్లెలూయా - హల్లెలూయా హల్లెలూయా
హోసన్న హోసన్న హోసన్న హోసన్న హల్లెలూయా (4X)
విజయ ఘోష వినిపించెను విశ్వమంత – గళము లెత్తి వినిపించర స్తోత్ర గీతముల్

2. తరతరాల పాపశాప బంధకంబులు - విడిపోయి విడుదలాయె మానవాళి
తరతరాల పాపశాప బంధకంబులు - విడిపోయి విడుదలాయె మానవాళి
అంతఃశ్చర్యము, పునురుద్ధానము - అవనిలో ఎన్నడూ జరుగని కార్యము
అంతఃశ్చర్యము, పునురుద్ధానము - అవనిలో ఎన్నడూ జరుగని కార్యము
హల్లెలూయా హల్లెలూయా - హల్లెలూయా హల్లెలూయా
హోసన్న హోసన్న హోసన్న హోసన్న హల్లెలూయా (4X)
విజయ ఘోష వినిపించెను విశ్వమంత - గళము లెత్తి వినిపించర స్తోత్ర గీతముల్
విజయ ఘోష వినిపించెను విశ్వమంత - గళము లెత్తి వినిపించర స్తోత్ర గీతముల్
హల్లెలూయా హల్లెలూయా - హల్లెలూయా హల్లెలూయా
హోసన్న హోసన్న హోసన్న హోసన్న హల్లెలూయా (4X)

## కనుమా సిలువపై

పల్లవి: కనుమా సిలువపై క్రీస్తేసుడు పొందిన శ్రమలు
మనకై సిలువపై మేకులతో కొట్టబడెను
కనుమా సిలువపై క్రీస్తేసుడు పొందిన శ్రమలు
మనకై సిలువపై మేకులతో కొట్టబడెను

1. ఘన దేవుడు మనపై తన ప్రేమను చూపెను
ప్రియమైన తన కుమారుని ఈ ధరకే పంపెను
ఘన దేవుడు మనపై తన ప్రేమను చూపెను
ప్రియమైన తన కుమారుని ఈ ధరకే పంపెను
ఎవరైతే దేవుని నమ్ముకుందురో వారు నశింతురు (2X)
కనుమా సిలువపై క్రీస్తేసుడు పొందిన శ్రమలు
మనకై సిలువపై మేకులతో కొట్టబడెను

2. బరువైన సిలువ మోస్తూ నడవలేక నడిచెను
కొరడాల దెబ్బలతో తడబడుచు నడిచెను
బరువైన సిలువ మోస్తూ నడవలేక నడిచెను
కొరడాల దెబ్బలతో తడబడుచు నడిచెను
అలసి, సొలసి, నిస్సాహాయుడై తాను నిలిచెను (2X)
కనుమా సిలువపై క్రీస్తేసుడు పొందిన శ్రమలు
మనకై సిలువపై మేకులతో కొట్టబడెను
మేకులతో కొట్టబడెను
మేకులతో కొట్టబడెను

## యెహోవా నీ నామము

పల్లవి: యెహోవా నీ నామము - ఎంతో బలమైనది ...ఆ...ఆ...ఆ...
యేసయ్య నీ నామము - ఎంతో ఘనమైనది ...ఆ...ఆ...ఆ... || యెహోవా ||

1. మోషే ప్రార్థించగా - మన్నాను కురిపించితివి
యెహోషువా ప్రార్థించగా - సూర్యచంద్రుల నాపితివి || యెహోవా ||

2. నీ ప్రజల పక్షముగా - యుద్ధములు చేసిన దేవా
అగ్నిలో పడవేసినా - భయమేమి లేకుండిరి || యెహోవా ||

3. సింహాల బోనుకైనా - సంతోషముగా వెళ్ళిరి
ప్రార్థించిన వెంటనే - రక్షించె నీ హస్తము || యెహోవా ||

4. చెరసాలలో వేసినా - సంకెళ్ళు బిగియించినా
సంఘము ప్రార్థించగా - సంకెళ్ళు విడిపోయెను || యెహోవా ||

## నీ స్వరము వినిపించు ప్రభువా

పల్లవి: నీ స్వరము వినిపించు ప్రభువా నీ దాసుడాలకించున్
నీ వాక్యమును నేర్పించు దానియందు నడచునట్లు నీతో .. నీ..

1. ఉదయముననే లేచి నీ స్వరము వినుట నాకు ఎంతో మధురము
దినమంతటి కొరకు నను సిద్ధపరచు రక్షించు ఆపదల నుండి .. నీ..

2. నీ వాక్యము చదివి నీ స్వరము వినుచు సరి జేసుకొందు
నీ మార్గములో నడచునట్లుగా నేర్పించుము ఎల్లప్పుడు .. నీ..

3. భయ భీతులతో తుఫానులలో నీ స్వరము వినిపించుము
అభయము నిమ్ము ఓ గొప్ప దేవా ధైర్యపరచుము నన్ను .. నీ..

4. నాతో మాట్లాడు స్పష్టముగా ప్రభువా నీ స్వరము నా కొరకే
నీతో మనుష్యులతో సరిజేసుకొందు నీ దివ్య వాక్యము ద్వారా .. నీ..

## యేసు రక్తము రక్తము రక్తము

పల్లవి: యేసు రక్తము రక్తము రక్తము - యేసు రక్తము రక్తము రక్తము

అమూల్యమైన రక్తము - నిష్కళంకమైన రక్తము

యేసు రక్తము రక్తము రక్తము

యేసు రక్తము రక్తము రక్తము

1. ప్రతి ఘోర పాపమును కడుగును - మన యేసయ్య రక్తము

ప్రతి ఘోర పాపమును కడుగును - మన యేసయ్య రక్తము

బహు దు:ఖములో మునిగెనే - చమట రక్తముగా మారనే

బహు దు:ఖములో మునిగెనే - చమట రక్తముగా మారనే

యేసు రక్తము రక్తము రక్తము యేసు రక్తము రక్తము రక్తము

అమూల్యమైన రక్తము - నిష్కళంకమైన రక్తము

యేసు రక్తము రక్తము రక్తము

2. మనః సాక్షిని శుద్ధి చేయును - మన యేసయ్య రక్తము

మనః సాక్షిని శుద్ధి చేయును - మన యేసయ్య రక్తము

మన శిక్షను తొలగించెను - సంహారమునే తప్పించెను

మన శిక్షను తొలగించెను - సంహారమునే తప్పించెను

యేసు రక్తము రక్తము రక్తము - యేసు రక్తము రక్తము రక్తము

అమూల్యమైన రక్తము - నిష్కళంకమైన రక్తము

యేసు రక్తము రక్తము రక్తము

3. మహా పరిశుద్ధ స్థలములో చేర్చును - మన యేసయ్య రక్తము

మహా పరిశుద్ధ స్థలములో చేర్చును - మన యేసయ్య రక్తము

మన ప్రధాన యాజకుడు - మన కంటె ముందుగా వెళ్ళెను

మన ప్రధాన యాజకుడు - మన కంటె ముందుగా వెళ్ళెను

యేసు రక్తము రక్తము రక్తము - యేసు రక్తము రక్తము రక్తము

అమూల్యమైన రక్తము - నిష్కళంకమైన రక్తము

యేసు రక్తము రక్తము రక్తము - యేసు రక్తము రక్తము రక్తము

## యేసు రక్తము రక్తము రక్తము

పల్లవి: యేసు రక్తము రక్తము రక్తము - యేసు రక్తము రక్తము రక్తము

అమూల్యమైన రక్తము - నిష్కళంకమైన రక్తము

...యేసు...

1. ప్రతి ఘోర పాపమును కడుగును - మన యేసయ్య రక్తము (2X)

బహు దుఖములో మునిగెనే - చమట రక్తముగా మారనే (2X)

...యేసు...

2. మనః సాక్షిని శుద్ధి చేయును - మన యేసయ్య రక్తము (2X)

మన శిక్షను తొలగించెను - సంహారమునే తప్పించెను (2X)

...యేసు...

3. మహా పరిశుద్ధ స్థలములో చేర్చును - మన యేసయ్య రక్తము (2X)

మన ప్రధాన యాజకుడు - మన కంటె ముందుగా వెళ్ళెను (2X)

...యేసు...

## కల్వరిగిరిలోన సిల్వలో

పల్లవి: కల్వరిగిరిలోన సిల్వలో శ్రీయేసు పలు బాధలొందెను

ఘోరబాధలు పొందెను నీ కోసమే అది నా కోసమే

1. వధ చేయబడు గొర్రెవలె బదులేమీ పలుకలేదు

దూషించు వారిని చూచి దీవించి క్షమియించె చూడు

2. సాతాను మరణమున్ గెల్చి పాతాళ మందు గూల్చి

సజీవుడై లేచినాడు స్వర్గాన నిను చేర్చినాడు

## సిల్వలో నాకై కార్చెను యేసు రక్తము

పల్లవి: సిల్వలో నాకై కార్చెను - యేసు రక్తము
శిలనైన నన్ను మార్చెను - యేసు రక్తము
యేసు రక్తము- ప్రభు యేసు రక్తము
అమూల్యమైన రక్తము - యేసు రక్తము .. సిల్వలో..

1. సమకూర్చు నన్ను తండ్రితో - యేసు రక్తము
సంధి చేసి చేర్చును - యేసు రక్తము
యేసు రక్తము- ప్రభు యేసు రక్తము
ఐక్య పరచును తండ్రితో - యేసు రక్తము .. సిల్వలో..

2. సమాధాన పరచును - యేసు రక్తము
సమస్యలన్ని తీర్చును - యేసు రక్తము
యేసు రక్తము- ప్రభు యేసు రక్తము
సంపూర్ణ శాంతి నిచ్చును - యేసు రక్తము .. సిల్వలో..

3. నీతి మంతులుగా చేయును - యేసు రక్తము
దుర్నీతి నంత బాపును - యేసు రక్తము
యేసు రక్తము- ప్రభు యేసు రక్తము
నిభందన నిలుపును రక్తము- యేసు రక్తము .. సిల్వలో..

4. రోగములను బాపును - యేసు రక్తము
దురాత్మల పారద్రోలును - యేసు రక్తము
యేసు రక్తము- ప్రభు యేసు రక్తము
శక్తి బలము నిచ్చును - యేసు రక్తము .. సిల్వలో..

## ఆహా మహానందమే

పల్లవి: ఆహా మహానందమే - ఇహ పరంబులన్
మహావతారుండౌ - మా యేసు జన్మ దినం - హల్లేలూయ .. ఆహా ..

1. కన్యక గర్భమందు పుట్టగా - ధన్యుడవంచు దూతలందరు (2X)
మాన్యులౌ పేద గొల్లలెందరో - అన్యులౌ తూర్పు జ్ఞానులెందరో (2X)
నిన్నారాధించిరి - హల్లేలూయ .. ఆహా ..

2. యెహోవా తనయా - యేసు ప్రభూ సహాయుడా - మా స్నేహితుడా (2X)
ఈహా పరంబుల ఓ ఇమ్మానుయేల్ - మహానందముతో నిన్నారాధింతుము(2X)
నిన్నారాధింతుము - హల్లేలూయ .. ఆహా ..

3. సర్వేశ్వరున్ రెండవ రాకడన్ - స్వర్గంబు నుండి వచ్చు వేళలో (2X)
సర్వామికా సంఘంబు భక్తితో - సంధించి నిన్ స్తోత్రిం చు వేళలో (2X)
నిన్నారాధింతుము - హల్లేలూయ .. ఆహా ..

## విమోచకుడు(C#m)

విమోచకుడు మన యేసు ప్రభువు - అవతరించిన శుభ దినమే
సకల లోకములు సంతోషముతో గంతులు వేయు నేడే (2X)

పల్లవి: ఆనందమే ఈ దినం - ఆశ్చర్యమే అనుక్షణం
ఆత్మీయమే అనుభవం - ఆనంద మానందమే (2X)

1. ఆకాశ తారలు కాంతి విరియగా - ప్రకృతి రవళిం0చే ఈ జగాన (2X)
ముదమార గాంచిరి గొల్లలూ జ్ఞానులూ ||ఆనందమే||

2. నాడు పండుగ నేడు కనిపించే - లోకమా సిద్ద పడుమా (2X)
ప్రభు యేసు చెంతకు పరలోక విందుకూ ||ఆనందమే||

విమోచకుడు మన యేసు ప్రభువు - అవతరించిన శుభ దినమే
సకల లోకములు సంతోషముతో గంతులు వేయు నేడే (2X)
ఆనందమే ఈ దినం - ఆశ్చర్యమే అనుక్షణం
ఆత్మీయమే అనుభవం - ఆనంద మానందమే (2X)

## రండహో వినరండహో($B^b m$)

పల్లవి: రండహో వినరండహో శుభ వార్త ఒకటి వినిపించెదం

సంతోషముతో దరి చేరండి సంభ్రాలతో యిక స్తుతి కలపండి (2X)

.. రండహో

1. అలనాడు బెత్లేహేము పశుల పాకలో

కన్నియ మరియకు శిశువు పుట్టెను (2X)

గొల్లలు జ్ఞానులు కానుకలతో స్తుతులర్పించిరి (2X) ||రండహో||

2. ప్రవచనమునుబట్టి అభిషక్తుడవతరించె

భూరాజులకదిఎంతో భీతి కలిగించెన్ (2X)

అంతము చేయ దలచినంత దూత గణం రక్షించెన్ (2X)

సంభ్రాలతో యిక శృతి కలపండి ||రండహో||

3. నాటి నుండి నేటి వరకు కృపతో తోడుండి

పరమందు తండ్రి కుడి ప్రక్కన కూర్చున్నా (2X)

యేసుని జన్మ శుభాశిస్సులందు కొనరండి (2X)

సంభ్రాలతో యిక శృతికలపండి ||రండహో||

## పరమ పావనుడు

పల్లవి: పరమ పావనుడు మరియ తనయుడు అవతరించెనే శుభ దినాన (2x)

మది పరవశాన ఉప్పొంగగ పరవశాన ఉప్పొంగగ

అందించెదను ప్రేమ సందేశం అందించెదను క్రిస్మస్ సందేశం ||పరమ||

1. దూత గణములెల్ల మదినాలపించగా గొల్లలు స్తుతులను అర్పింపగ (2x)

వినరండి బాల యేసుని దివ్యగాథను

కనరండి దైవ తనయుని ఇమ్మానుయేలును ||పరమ||

2. తారలు కాంతులు జగమంత వెదజల్లగ జ్ఞానులు కానుకలర్పింపగ (2x)

అర్పించెదను నా జీవితం రక్షణ మార్గం వెదజల్లగ ||పరమ||

## మహోదయం శుభోదయం

పల్లవి: మహోదయం శుభోదయం సర్వలోకాని కరుణోదయం

శ్రీయేసు రాజు జన్మ దినం భూప్రజలెల్లరి హృదయానందం

1. సర్వలోకాన సువార్త తెల్ప భువికేతించిన మరియ పుత్రుడు

క్రుపామయుడు సత్య సంపూర్ణుడు క్రీస్తేసు రాజు జన్మ దినం

ఆ హల్లేలుయా ఆ హల్లేలుయా ఆ హల్లేలుయా ఆ హల్లేలుయా (2x)

2. ఘోర పాపములోనున్న జనులకు పరలోక జీవ మార్గము చూప

కరుణామయుడు ఇమ్మానుయేలు అవతరించిన శుభోదయం

ఆ హల్లేలుయా ఆ హల్లేలుయా ఆ హల్లేలుయా ఆ హల్లేలుయా (2x)

## నీలాకాశంలోన

పల్లవి: నీలాకాశంలోన నింగికెగసె తార (2x)

ఆ తార వెలుగు గమనం బాల యేసు జననం (2x)

ఆనందం ఆనందం అరుణోదయానందం

నా హ్రుధిలో నా మదిలో అరుణోదయానందం

1. ప్రవచనము నెరవేరిన రోజు కన్నియగర్భాన మెరిసిన కాంతుల్ (2x)

సంతోష సంబ్రాలు నిండిన రోజు హృదయ కాంతితో స్తంభించిన రోజు

||నీలాకాశంలోన||

మహోన్నత మైన స్థలములలో దేవునికి మహిమ దేవునికి మహిమ

2. గొల్లలు జ్ఞానులు సంభ్రముతో తపియించిరి వరపుత్రుని చోసి నవ్వులన్ (2x)

నీ క్రుపాసనంబు నొద్ద దు:ఖము తీర ఆదరించుమా ప్రేమ సాగరా

||నీలాకాశంలోన||

## ఆడెదన్ పాడెదన్

పల్లవి: ఆడెదన్, పాడెదన్, యేసుని సన్నిధిలో యేసుని సన్నిధిలో
స్తుతింతును ఆరాధింతున్ యేసుని సన్నిధిలో
ఉజ్జీవ మిచ్చిన దేవుని సన్నిధిలో
ఆడెదన్, పాడెదన్, యేసుని సన్నిధిలో నను బలపరచిన దేవుని సన్నిధిలో
స్తుతింతును ఆరాధింతున్ యేసుని సన్నిధిలో
ఉజ్జీవ మిచ్చిన దేవుని సన్నిధిలో

1. నను దర్శించి నూతన జీవం యిచ్చిన సన్నిధిలో
నను బలపరచి ఆదరించిన యేసుని సన్నిధిలో (2X)
ఆడెదన్ ఆడెదన్ పాడెదన్ పాడెదన్ దేవుని సన్నిధిలో
స్తుతించెదన్ స్తుతించెదన్ ఆరధించెదన్ ఆరధించెదన్ దేవుని సన్నిధిలో
ఆడెదన్, పాడెదన్, యేసుని సన్నిధిలో నను బలపరచిన దేవుని సన్నిధిలో
స్తుతింతును ఆరాధింతున్ యేసుని సన్నిధిలో
ఉజ్జీవ మిచ్చిన దేవుని సన్నిధిలో

2. పరిశుద్ధాత్మ జ్వాల రగిలించి నన్ను మండించిన సన్నిధిలో
పరిశుద్ధాత్మలో నను అభిషేకించిన యేసుని సన్నిధిలో (2X)
ఆడెదన్ ఆడెదన్ పాడెదన్ పాడెదన్ దేవుని సన్నిధిలో
స్తుతించెదన్ స్తుతించెదన్ ఆరధించెదన్ ఆరధించెదన్ దేవుని సన్నిధిలో
ఆడెదన్, పాడెదన్, యేసుని సన్నిధిలో యేసుని సన్నిధిలో
స్తుతింతును ఆరాధింతున్ యేసుని సన్నిధిలో
ఉజ్జీవ మిచ్చిన దేవుని సన్నిధిలో
ఆడెదన్, పాడెదన్, యేసుని సన్నిధిలో నను బలపరచిన దేవుని సన్నిధిలో
స్తుతింతును ఆరాధింతున్ యేసుని సన్నిధిలో
ఉజ్జీవ మిచ్చిన దేవుని సన్నిధిలో

## హల్లెలూయ స్తోత్రం

నానానా నాననానా నా
నాననానా నాననానా నా
హల్లెలూయ స్తోత్రం, నజరేయ నిజమగు స్తోత్రం
ప్రభు తనయ స్తోత్రం నీ దరి చేరనిమ్ము (2X)
స్తోత్రం జనకుడ, స్తోత్రం తనయుడ స్తోత్రం శుద్ధాత్మా (4X)
నాననానా నాననానా నా
నాననానా నాననానా నా

1. స్తుతి చేయుట మీకది తెలుయునా మదిని నిండిన స్తోత్రమే
స్తుతి కర్తుడు ఎవరో తెలుయునా ప్రభువగు యేసు క్రీస్తుడే (2X)
... స్తోత్రం...
...హల్లెలూయ స్తోత్రం...
నాననానా నాననానా నా
నాననానా నాననానా నా

2. స్తుతి చేయుట ఎపుడో తెలియునా దివారాత్రము యోగ్యమే
స్తుతి చేయుట ఫలితము తెలియునా ప్రభు కృప మనపై పదిలమే (2X)
... స్తోత్రం...
...హల్లెలూయ స్తోత్రం...

## హల్లెలూయ స్తుతి మహిమ

పల్లవి: హల్లెలూయ స్తుతి మహిమ ఎల్లప్పుడు దేవుని కిచ్చెదము
ఆ..... హల్లెలూయ ... హల్లెలూయ ... హల్లెలూయ ...

1. అల సైన్యములకు అధిపతియైన - ఆ దేవుని స్తుతియించెదము
అల సాంద్రములను దాటించిన - ఆ యెహోవాను స్తుతియించెదము
...హల్లెలూయ...

2. ఆకాశము నుండి మన్నాను పంపిన - ఆ దేవుని స్తుతియించెదము
బండ నుండి మధుర జలమును పంపిన ఆ యెహోవాను స్తుతియించెదము
...హల్లెలూయ...

## దైవం ప్రేమ స్వరూపం (F#)

పల్లవి: దైవం ప్రేమ స్వరూపం - ప్రేమకు భాష్యం - శ్రీయేసుడే – అవనిలో
దైవం ప్రేమ స్వరూపం - ప్రేమకు భాష్యం – శ్రీయేసుడే
ఆ .. ప్రేమే త్యాగ భరితం - సిలువలో దివ్య చరితం
ఆ .... ప్రేమే త్యాగ భరితం - సిలువలో దివ్య చరితం ... దైవం...

1. ఈ ధరలో ప్రేమ శూన్యం - ఆదరణలేని గమ్యం
ఈ ధరలో ప్రేమ శూ న్యం - ఆదరణలేని గమ్యం
మధురంపు యేసు ప్రేమ - మదినింపు మధుర శాంతి
మధురంపు యేసు ప్రేమా - మదినింపు మధుర శాంతి ... దైవం...

2. కరుణించి క్రీస్తు నీకై - మరణించే సిలువ బలియై
కరుణించి క్రీస్తు నీ కై - మరణించే సిలువ బలియై
పరలోక దివ్య ప్రేమన్ - ధరనిచ్చె నిన్ను బ్రోవన్
పరలోక దివ్య ప్రేమాన్ - ధరనిచ్చె నిన్ను బ్రోవన్ ... దైవం...

## సాగి పోదును

పల్లవి: సాగి పోదును - ఆగి పోను నేను
విశ్వాసములో నేను - ప్రార్ధనలో నేడు (2X)
హాల్లెలూయ హల్లేలూయ - హాల్లెలూయ హల్లేలూయ (2X)

1. ఎండిన ఎడారి లోయలలో - నేను నడిచినను
కొండ గుహలలో - బీడులలో నేను తిరిగినను (2X)
నా సహాయకుడు - నా కాపరి యేసే (2X)
...హాల్లెలూయ...

2. పగలెండ దెబ్బకైనను - రాత్రి వేళ భయముకైనా
పగవాని బానములకైనా - నేను భయపడను (2X)
నాకు ఆశ్రయము - నా ప్రాణము యేసే (2X)
...హాల్లెలూయ...

3. పదివేల మంది పైబడినా - పదిలముగానే నుండెదను
ప్రభు యేసు సన్నిధానమే - నాకు ఆధారం (2X)
నాకు కేడెము – నా కోటయు యేసే (2X)
...హాల్లెలూయ...

## అత్యున్నత సింహాసనముపై

పల్లవి: అత్యున్నత సింహాసనముపై - ఆసీనుడవైన దేవా
అత్యంత ప్రేమా స్వరూపివి నీవే - ఆరాధింతుము నిన్నే
ఆహాహ్ ... హల్లేలూయ (4X)
ఆహాహ్ ... హల్లేలూయ (3X) ...ఆమెన్

1. ఆశ్చర్యకరుడా స్తోత్రం - ఆలోచన కర్తా స్తోత్రం
బలమైన దేవా నిత్యుడవగు తండ్రి - సమాధాన అధిపతి స్తోత్రం
...ఆహాహ్...

2. కృపా సత్య సంపూర్ణుడా స్తోత్రం - కృపతో రక్షించితివే స్తోత్రం
నీ రక్తమిచ్చి విమోచించినావే – నా రక్షణకర్తా స్తోత్రం
...ఆహాహ్...

3. ఆమేన్ అనువాడా స్తోత్రం - ఆల్ఫా ఒమేగా స్తోత్రం
అగ్ని జ్వాలల వంటి కన్నులు గలవాడా - అత్యున్నతుడా స్తోత్రం
...ఆహాహ్...

4. మృత్యుంజయుడా స్తోత్రం - మహా ఘనుడా స్తోత్రం
మమ్మును కొనిపోవా త్వరలో రానున్న - మేఘువాహనుడా స్తోత్రం
...ఆహాహ్...

## ఓ యేసు నీ దివ్య ప్రేమ

పల్లవి: ఓ యేసు నీ దివ్య ప్రేమ వివరింప నాకు తరమా
విలువైన నీదు నామము పాడాలి హల్లెలూయ (2X)

1. సిలువే శరణం ప్రతి జీవికి విలువే లేని మనుజాళికి (2X)
కలుషము బాపిన యేసయ్యకి
అలుపెరుగక ప్రార్ధన చేయుదము || ఓ యేసు||

2. తరతరములలో నీ నామము వరముల నొసగిన పై నామను (2X)
అరయగ అరుదెంచావయ్య
మొరలిడుదును మదిలో నేనయ్య || ఓ యేసు||

## హల్లేలూయ పాడెద

పల్లవి: హల్లేలూయ పాడెద - ప్రభు నిన్ను కొనియాడెదన్
అన్ని వేళల యందున - నిన్ను పూజించి కీర్తింతును
ప్రభువా, నిన్ను నే కొనియాడెదన్ ... హల్లేలూయ...

1. వాగ్దానములనిచ్చి - నెరవేర్చువాడవు నీవే
నమ్మాకమైన దేవా - నన్ను కాపాడు వాడవు నీవే (2X)
ప్రభువా, నిన్ను నే కొనియాడెదన్ ... హల్లేలూయ...

2. ఎందారు నిను చూచిరో - వారికి వెలుగు కలిగెన్
ప్రభువా నీ వెలుగొందితి - నా జీవంపు జ్యోతివి నీవే (2X)
ప్రభువా, నిన్ను నే కొనియాడెదన్ ... హల్లేలూయ...

3. కష్టాములన్నిటిని - ప్రియముగా భరియింతును
నీ కొరకే జీవింతును - నా జీవంపు దాతవు నీవే (2X)
ప్రభువా, నిన్ను నే కొనియాడెదన్ ... హల్లేలూయ...

## ఆశ్చర్యమైన ప్రేమ

పల్లవి: ఆశ్చర్యమైన ప్రేమ - కల్వరిలోని ప్రేమ
మరణము కంటె బలమైన ప్రేమది - నన్ను జయించె నీ ప్రేమ

1. పరమును వీడిన ప్రేమ - ధరలో పాపిని వెదకిన ప్రేమ
నన్ను కరుణించి, ఆదరించి, సేదదీర్చి, నిత్య జీవమిచ్చె
...ఆశ్చర్యమైన ప్రేమ...

2. పావన యేసుని ప్రేమ - సిలువలో పాపిని మోసిన ప్రేమ
నాకై మరణించి, జీవమిచ్చి, జయమిచ్చి, తన మహిమ నిచ్చే
...ఆశ్చర్యమైన ప్రేమ...

3. శ్రమలు సహించిన ప్రేమ - నాకై శాపము నోర్చిన ప్రేమ
విడనాడని, ప్రేమది, ఎన్నడు, యెడబాయదు
...ఆశ్చర్యమైన ప్రేమ...

4. నా స్థితి జూచిన ప్రేమ - నాపై జాలిని జూపిన ప్రేమ
నాకై పరుగెత్తి, కౌగలించి, ముద్దాడి, కన్నీటిని తుడిచే
...ఆశ్చర్యమైన ప్రేమ...

## హల్లెలూయ యేసు ప్రభున్

1. హల్లెలూయ యేసు ప్రభున్ ఎల్లరు స్తుతియించుడి
వల్లభుని చర్యలను తిలకించి స్తుతియించుడి
బలమైన పని చేయు బలవంతుని స్తుతియించుడి
ఎల్లరిని స్వీకరించు యేసుని స్తుతియించుడి

పల్లవి: రాజుల రాజైన యేసు రాజు భూజనులనేలున్
హల్లెలూయా, హల్లెలూయా దేవుని స్తుతియించుడి

2. తంబురతోను వీణతోను ప్రభువుని స్తుతియించుడి
పాపమును రక్తముతో తుడిచెను స్తుతియించుడి
బూరతోను తాళముతో మ్రోగించి స్తుతియించుడి
నిరంతరము మారని యేసుని స్తుతియించుడి ... రాజుల...

3. సూర్య చంద్రు లారఇల దేవుని స్తుతియించుడి
హృదయమును వెలిగించిన యేసుని స్తుతియించుడి
అగ్నివడ గండ్లారమీరు కర్తను స్తుతియించుడి
హృదయమును చేధించిన నాథుని స్తుతియించుడి ... రాజుల...

4. యువకులారా పిల్లలారా దేవుని స్తుతియించుడి
జీవితమున్ ప్రభుపనికై సమర్పించి స్తుతియించుడి
పెద్దలారా ప్రభువులారా యెహోవాను స్తుతియించుడి
ఆస్తులను యేసునకై అర్పించి స్తుతియించుడి ... రాజుల...

5. అగాధమైన జలములారా దేవుని స్తుతియించుడి
అలలవలె సేవకులు లేచిరి స్తుతియించుడి
దూతలారా పూర్వ భక్తులారా దేవుని స్తుతియించుడి
పరమందు పరిశుద్ధులు ఎల్లరు స్తుతియించుడి ... రాజుల...

## లెక్కింపలేని స్తోత్రముల్

పల్లవి: లెక్కింపలేని స్తోత్రముల్ దేవా ఎల్లప్పుడు నే పాడెదన్
ఇంతవరకు నా బ్రతుకులో నీవు చేసిన మేళ్ళకై

1. ఆకాశ మహాకాశముల్ దాని క్రిందున్న ఆకాశము
భూమిలో కనబడునవన్నీ దేవా నిన్నే కీర్తించున్ ... లెక్కింపలేని ...

2. అడవిలో నివసించునవన్నీ సుడి గాలియు మంచును
భూమిపై నున్న వన్నీ దేవా నిన్నే పొగుడును ... లెక్కింపలేని ...

3. నీటిలో నివసించు ప్రాణుల్ ఈ భువిలోని జీవ రాశులు
ఆకాశమున ఎగురునవన్నీ ప్రభువా నిన్నే కీర్తించున్ ... లెక్కింపలేని ...

## సృష్టికర్త యేసుని స్తుతించెదము (Db)

పల్లవి: సృష్టికర్త యేసుని స్తుతించెదము సర్వసృష్టియు ప్రభు క్రియలే
సర్వ జనాలి సునాదముతో ప్రభుని క్రియలు ఘనపరచెదము
హా... హా.. హా... హా.. హల్లెలూయా... || 3 times ||
హల్లెలూ... యా పాడెదము

1. అగాధజలములపై ఆత్మ అలల ఊయల ఊగిన వేల
చీకటిని విడదీసి శూన్యమును వెలిగించి
నీదు మహిమను చూపితివే || సృష్టి ||

2. అంతరిక్షమున జ్యోతులను అభినవ లోకము విరసిన వేళ
ప్రాణులను సృజియించి ప్రకృతిని యింపుగను
రూపించిన నిను పొగడెదను || సృష్టి ||

3. భూఆవిరిని రప్పించి ఆరిన నేలను తడిపిన వేళ
మంటి నుండి మము చేసి నాసికలో జీవమూది
మనిషికి రూపము నిచ్చితివే || సృష్టి ||

## ప్రభువా నీ కార్యములు (Ab)

పల్లవి: ప్రభువా నీ కార్యములు ఆశ్చర్య కరమైనవి
దేవా నీదు క్రియలు అద్భుతములై యున్నవి (2X)
నే పాడెదన్ నే చాటెదన్ నీదు నామం భువిలో
సన్నుతించెదను నా యేసయ్యా నా జీవితము నీకేనయ్యా (2X)

1. హాలేలూయ హాలేలూయ
భరియింపరాని దు:ఖములు యిహమందు నను చుట్టిన
నా పాపము నిమిత్తమై నీదు ప్రాణము పెట్టితివి (2X)
నా వేదనంతటిని నాట్యముగా మార్చితివి
నీదు సాక్షిగా యిలలో జీవింతును
సన్నుతించెదను నా యేసయ్యా నా జీవితము నీకేనయ్యా (2X)

2. హాలేలూయ హాలేలూయ
లోకములో నేనుండగా నే నిర్మూలమైన సమయములో
నూతన వాత్సల్యముచే అనుదినము నడిపితివి (2X)
నిర్దోషిగ చేయుటకై నీవు దోషివైనావు
నీదు సాక్షిగా యిలలో జీవింతును
సన్నుతించెదను నా యేసయ్యా నా జీవితము నీకేనయ్యా (2X)
ప్రభువా నీ కార్యములు ఆశ్చర్య కరమైనవి
దేవా నీదు క్రియలు అద్భుతములై యున్నవి (2X)
నే పాడెదన్ నే చాటెదన్ నీదు నామం భువిలో
సన్నుతించెదను నా యేసయ్యా నా జీవితము నీకేనయ్యా (2X)

## స్పృష్టికర్త యేసుని స్తుతించెదము (Db)

పల్లవి: స్పృష్టికర్త యేసుని స్తుతించెదము
సర్వసృష్టియు ప్రభు క్రియలే
సర్వ జనాలి సునాదముతో
ప్రభుని క్రియలు ఘనపరచెదము
హ... హ.. హ... హ.. హల్లెలూయా... (3X)
హల్లెలూ... యా పాడెదము

1. అగాధజలములపై ఆత్మ
అలల ఊయల ఊగిన వేల
చీకటిని విడదీసి
శూన్యమును వెలిగించి
నీదు మహిమను చూపితివే || స్పృష్టి ||

2. అంతరిక్షమున జ్యోతులను
అభినవ లోకము విరసిన వేళ
ప్రాణులను సృజియించి
ప్రకృతిని యింపుగను
రూపించిన నిను పొగడెదను || స్పృష్టి ||

3. భూఆవిరిని రప్పించి
ఆరిన నేలను తడిపిన వేళ
మంటి నుండి మము చేసి
నాసికలో జీవమూది
మనిషికి రూపము నిచ్చితివే || స్పృష్టి ||

## ఒకసారి ఆలోచించవా (Dm)

పల్లవి: ఒకసారి ఆలోచించవా.. ఓ సోదరా
ఒకసారి అవలోకించవా.. ఓ సోదరీ (2X)
నీ జీవిత మూలమేదో - నీ బ్రతుకు ఆధారమేదో (2X)
... ఒకసారి...

1. తండ్రి యెహోవా తన్ను పోలి - నిను చేసెను తన వూపిరిలో (2X)
నా వలెనే నీవు పరిశుద్ధముగ - జీవించమని కోరెను .
. ..నీ జీవిత...

2. దేవుని వదలి దుష్టుని కూడి - లోకము తట్టు మరలి (2X)
లోక మాయ సంకెళ్ళలో చిక్కి దురాశలలో అణగారితివా
...నీ జీవిత ...

3. లోకము వీడు యేసయ్యన్ చూడు - నిత్య జీవముకై పరుగిడు (2X)
నేనే మార్గము, సత్యము, జీవమని సెలవిచ్చెను మన మెస్సయ్యా
...నీ జీవిత ...

## ఉన్నతమైన ప్రేమ (Dm)

పల్లవి: ఉన్నతమైన ప్రేమ - అత్యున్నతమైన ప్రేమ
శాశ్వతమైన ప్రేమ - పరిపూర్ణమైన ప్రేమ
యేసుని ప్రేమా - ఆ కలువరి ప్రేమ - ఆ కలువరి ప్రేమా

1. నింగి నుండి నేలకు దిగివచ్చిన ప్రేమా
నేల నుండి నన్ను లేవనెత్తిన ప్రేమ (2X)
మంటి నుండి మహిమకు నను మార్చిన ప్రేమ (2X)
ఆ కలువరి ప్రేమ - ఆ కలువరి ప్రేమా
... ఉన్నతమైన ప్రేమ ...

2. నీదు ప్రేమ నాకు జీవం - నా సమస్తమును
నీవు పొందిన శ్రమలన్నియును నాదుడెందములో (2X)
నీవు కార్చిన రక్తమే నా - ముక్తి మార్గమై (2X)
ఆ కలువరి ప్రేమ - ఆ కలువరి ప్రేమా
... ఉన్నతమైన ప్రేమ ...

## ఉన్నతమైన స్థలములలో (Cm)

పల్లవి: ఉన్నతమైన స్థలములలో - ఉన్నతుడా మా దేవా
ఉన్నతమైన నీ మార్గములు మాకు తెలుపుము దేవా || ఉన్నత ||

1. చెదరి పోయినది మా దర్శనము - మందగించినది ఆత్మలభారం
మరచిపోతిమి నీ తొలిపిలుపు - నీ స్వరముతో మము మేలుకొలుపు
నీ ముఖకాంతిని ప్రసరింపచేసి - నూతన దర్శన మీయుము దేవా
నీ సన్నిధిలో సాగిలపడగా - ఆత్మతో మము నిలుపుము దేవా || ఉన్నత ||

2. పరిశోధించుము మా హృదయములను - తెలిసికొనుము మా తలంపులను
ఆయాసకరమైన మార్గము మాలో - వున్నదేమో పరికించు చూడు
జీవపు ఊటలు మాలోన నింపి - సేదదీర్చి బ్రతికించు మమ్ము
మా అడుగులను నీ బండపైన - స్థిరపరచి బలపరచుము దేవా || ఉన్నత ||

3. మా జీవితములు నీ సన్నిధిలో - పానార్పణముగా ప్రోక్షించెదము
సజీవయాగ శరీరములతో - రూపాంతర నూతన మనసులతో
నీ ఆత్మకు లోబడి వెళ్ళెదము - నీ కృపచేత బలపడియెదము
లోకమున నీ వార్తను మేము - భారము తోడ ప్రకటించెదము || ఉన్నత ||

## పాడెదము వేడెదము (Cm)

పల్లవి: పాడెదము వేడెదము యేసు నామము
వేడెదము కొనియాడెదము క్రీస్తు నామము

1. ఈ లోక మందునా అంధకార మందునా (2X)
దేవా నీవే నాకు దివ్యమైన జ్యోతివి
..పాడెదము ..

2. శ్రమలెన్ని వచ్చినా బాధలెన్ని చుట్టినా (2X)
దేవా నీవే నాకు ఆశ్రయము దుర్గము
..పాడెదము ..

3. ఈ లోక ఆశలన్ విడనాడే మనస్సును (2X)
దేవా నీవే నాకు దయ చేయుమూ దినదినం
..పాడెదము ..

## నీటి వాగుల కొరకు దుప్పి ఆశించునట్లు (Dm)

పల్లవి: నీటి వాగుల కొరకు దుప్పి ఆశించునట్లు
నీ కొరకు నా ప్రాణము దప్పిగొనుచున్నది (2X)
నా ప్రాణమా నా సమస్తమా ప్రభుని స్తుతియించుమా
నా యేసు చేసిన మేళ్లను నీవు మరువకుమా (2X)

1. పనికిరాని నను నీవు పైకి లేపితివి
క్రీస్తనే బండపైన నన్ను నిలిపితివి (2X)
నా అడుగులు స్థిర పరచి బలము నిచ్చితివి
నీదు అడుగు జాడలనే వెంబడింతు ప్రభు
నే వెంబడింతు ప్రభూ
...నా ప్రాణమా...

2. అంధకారపు లోయలలో నేను నడిచినను
ఏ అపాయము రాకుండ నన్ను నడిపితివి (2X)
కంటిపాపగ నీవని నిన్ను కొలిచితివి
కన్న తండ్రివి నీవని నిన్ను కొలిచెదను
ఇలలో నిన్ను కొలిచెదను
...నా ప్రాణమా...

## ఊహల కందని లోకములో (Fm)

పల్లవి: ఊహల కందని లోకములో ఉన్నత సింహాసనమందు (2X)
ఉంటివిగా నిరంతరము ఉన్నతుడా సర్వోన్నతుడా (2X)

1. సెరూబులు దూతాళి పరిశుద్ధుడు పరిశుద్ధుడని (2X)
స్వరమెత్తి పరమందు పాటలు పాడేటి పావనుడా (2X)
హల్లేలూయ, హల్లేలూయ, హల్లెలూయా, హల్లేలూయ (2X)
... ఊహల ...

2. అల్ఫయను ఒమేగయను అన్నీ కాలంబుల నుండువాడా (2X)
సర్వాధికారుండా సర్వేశ సజీవుండా (2X)
హల్లేలూయ, హల్లేలూయ, హల్లెలూయా, హల్లేలూయ (2X)
... ఊహల ...

## నీవు నిర్మించిన దేవాలయములో (F)

పల్లవి: నీవు నిర్మించిన దేవాలయములో నీతో జత పనివారము
నీ ప్రత్యక్షతగల పరిశుద్ధాలయంలో నిన్ను మహిమ పరచెదము (2X)
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ
మహిమా ప్రభావములు నీకే చెల్లున్

1. నిరంతరము నియమముతో నిండు హృదయ కృతజ్ఞతతో (2X)
నీరీక్షణతో స్తోత్రములతోను నిత్యుండగు దేవా రాదింతుము (2X)
... హల్లెలూయ...

2. నీ సంఘమూ ఈబండపైన నిలువనిమ్ము క్రీస్తు ప్రభూ (2X)
నీ వాక్యముతో మమ్ము నింపుము నీతి మార్గములో నడుపుము దేవా(2X)
... హల్లెలూయ...

3. నిర్దోషమైన నిర్మలమైన నీ రక్తముతో మమ్ము పొందితివి (2X)
నీవే ప్రభువా తరతరములాకు నీవాస స్థలముగా ఉన్నావు (2X)
... హల్లెలూయ...

## నిత్యుడైన దేవుని (E)

పల్లవి: నిత్యుడైన దేవుని తోడు నీడ - నీపై ఉండును
నిత్యము నిల్చును (5X)

1. ఎర్ర సముద్రమును - ఎడారి చేయువాడు (2X)
మారా జలములను - మాధుర్యముగ జేయును (2X)
... నిత్యుడైన ...

2. ఫారో సైన్యములు - పరుషాలు పల్కినను (2X)
ప్రవాహ జలములలో - పడి చావజేసెను (2X)
... నిత్యుడైన ...

3. బలవంతుడైన దేవుడు - ఎల్ల కాలము బలమిచ్చును (2X)
మార్గాన నడిపించును - మన్నాతో పోషించును (2X)
... నిత్యుడైన ...

## యెహోవ నా కాపరి (Fm)

పల్లవి: యెహోవ నా కాపరి .. యెహోవ నా ఊపిరి, నాకు లేమి, ఏమి
లోయలలో .. లోతులలో యెహోవ నా కాపరి
సంద్రములో .. సమరములో యెహోవ నా కాపరి (2X)

1. పచ్చిక గల చోట్ల .. నన్ను పరుండ జేయును (2X)
శాంతి కరమైన జలములకు .. నన్ను నడిపించును (2X)
... లోయలలో ...

2. గాడాంధకారపు లోయలలో -- సంచరించినను (2X)
అపాయమే కలుగదు నాకు .. నీ తోడు నా కుండగ (2X)
... లోయలలో ...

3. చిర కాలము నేను .. యెహోవ సన్నిధిలో (2X)
నివాసముండెదను నేను -- నిత్యము జీవింతును (2X)
... లోయలలో ...

## రండి! యెహోవాను గూర్చి (Bm)

పల్లవి: రండి! యెహోవాను గూర్చి ఉత్సాహగానము చేయుదము (2X)
ఆయనే మన పోషకుడు - నమ్మదగిన దేవుడని (2X)
ఆహా - హల్లెలూయా - ఆహా - హల్లెలూయా (4X)
... రండి ...

1. కష్ట నష్టము లెన్నున్నా - పొంగు సాగరలెదురైనా (2X)
ఆయనే మన ఆశ్రయం - ఇరుకులో ఇబ్బందులలో (2X)
... రండి ...

2. విరిగి నలిగిన హృదయముతో - దేవ దేవుని సన్నిధిలో (2X)
అనిశము ప్రార్థించినా - కలుగు ఈవులు మనకెన్నో (2X)
... రండి ...

3. త్రోవ తప్పిన వారలను - చేర దీసే నాథుడని (2X)
నీతి సూర్యుండాయనేనని - నిత్యము స్తుతి చేయుదము (2X)
... రండి ...

## హల్లేలూయ పాడెద (Fm)

పల్లవి: హల్లేలూయ పాడెద ప్రభు నిన్ను కొనియాడెదన్ (2X)
అన్నీ వేళల యందున నిను పూజించి కీర్తింతును (2X)
ప్రభువా, నిన్ను నే కొనియాడెదన్
... హల్లేలూయ పాడెద ...

1. వాగ్దానములనిచ్చి నెరవేర్చువాడవు నీవే (2X)
నమ్మాకమైనా దేవా నను కాపాడు వాడవు నీవే (2X)
ప్రభువా, నిన్ను నే కొనియాడెదన్
... హల్లేలూయ పాడెద ...

2. ఎందారు నిను చూచిరో వారికి వెలుగు కలిగెన్ (2X)
ప్రభువా నీ వేలుగొందితి నా జీవంపు జ్యోతివి నీవే (2X)
ప్రభువా, నిన్ను నే కొనియాడెదన్
... హల్లేలూయ పాడెద ...

3. కష్టాములన్నిటిని ప్రియముగా భరియింతును (2X)
నీ కొరకే జీవింతును నా జీవంపు దాతవు నీవే (2X)
ప్రభువా, నిన్ను నే కొనియాడెదన్
... హల్లేలూయ పాడెద ...